క్లుప్తంగా

'రిజర్వేషన్ల రద్దు విష ప్రచారమే'


ఎన్నికల ప్రచారం చేస్తున్న నాయకులు

ఇంద్రవెల్లి: బీజేపీ రిజర్వేషన్లను రద్దు చేస్తుందంటూ కాంగ్రెస్ విష ప్రచారం చేస్తోందని జెడ్పీటీసీ ఆర్క పుష్పలత అన్నారు. గురువారం మండలంలోని కేస్లాపూర్, పాటగూడ, తాటిగూడ, ఓల్మద్రి, పిట్టబొంగరం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కేంద్ర పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఆరెల్లి రాజలింగు, మరప రాజు, కనక తుకారం, మెస్రం తుకారం, రాథోడ్ రాధిక, దిలీప్ మోరే పాల్గొన్నారు.

అక్షితకు సన్మానం

ఇచ్చోడ: సాఫ్ట్‌బాల్‌లో బంగారు పథకం సాధించిన క్రీడాకారిణి అక్షితను అడేగామ(కె) మాజీ సర్పంచ్ క్లోం అనిత సుభాష్‌రెడ్డిలు గురువారం శాలువా సన్మానించి, రూ 5 వేల నగదు అందచేశారు. అక్షిత గత నాలుగు రోజుల క్రితం కర్నాటక రాష్ట్రంలో నిర్వహించిన సాఫ్ట్‌బాల్ పోటీల్లో తెలంగాణ జట్టులో ఆదిలాబాద్ జిల్లా తరపున పాల్గొని బంగారు పథకం సాధించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అక్షిత బంగారు పథకం సాధించడం తమ గ్రామానికే గర్వకారణమన్నారు.

పరామర్శ

నేరడిగొండ: మండలంలోని కుమారి గ్రామానికి చెందిన బూతి తులసీదాస్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ గురువారం వారి నివాసానికి చేరుకొని బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు.

మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా భూతి రాములు

నేరడిగొండ: కుమారి మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా భూతి రాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం గ్రామంలో సమావేశాన్ని నిర్వహించారు. ఉపాధ్యక్షుడిగా కరమంచి సంతోష్, రైటర్‌గా నందేడపు రాజు, కోశాధికారిగా నందేడపు రవిలను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. మాలల సంక్షేమం కోసం తమ వంతుగా కృషి చేస్తామన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

బోథ్: మండల కేంద్రంలోని మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ కార్యాలయం వద్ద సొసైటీ అధ్యక్షుడు అనిల్ చలివేంద్రం ఏర్పాటు చేశారు. వేసవి సమీపిస్తున్నందున ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాలిక్ రమేశ్, శ్రీధర్, బోనగిరి రాజు, గణేష్, స్వామి, సుదర్శన్, అన్వేష్ పాల్గొన్నారు.

బీజేపీలో చేరికలు

నేరడిగొండ: కాంగ్రెస్ తేజాపూర్ పీఏసీఎస్ డైరెక్టర్ ఏనుగు రవీందర్ రెడ్డి కాంగ్రెస్‌కు రాజీనామా చేసి బీజేపీలో చేరారు. గురువారం వారికి బీజేపీ మండల అధ్యక్షుడు సాబ్లే సంతోష్‌సింగ్, మాజీ జెడ్పీటీసీ గడ్డం భీంరెడ్డిలు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దేశ రక్షణ, సనాతన ధర్మరక్షణ కేవలం బీజేపీతోనే సాధ్యమన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేశ్ గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు రాఘవులు, రాజశేఖర్, పరుశురాం, గట్టు నారాయణ, వెంకటేశ్, భూమేష్ చారి, భోజన్న, నవీన్ చారి, వినోద్, సుధీర్, ఉషన్న, క్రిష్ణ పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో ఇబ్బందుల్లేకుండా చూస్తాం

లోకేశ్వరం: కొత్తగా ఏర్పాటు చేసిన సబ్‌స్టేషన్ ద్వారా వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఇబ్బందుల్లేకుండా చూస్తామని ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ (ఆపరేషన్) మోహన్‌రావు అన్నారు. గురువారం మండలంలోని రాజూర గ్రామంలో నూతన సబ్‌స్టేషన్‌ను మోహన్‌రావు పరిశీలించారు. సబ్‌స్టేషన్‌లో వీసీబీ(వాక్యూమ్ సర్క్యూట్ బ్రేకర్ల) ట్రాన్స్‌ఫార్మర్ల పనితీరు తెలుసుకున్నారు. సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల ప్రజలకు నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తామని పేర్కొన్నారు. ఈసందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. వారి వెంట సీజీఎం గుప్తా, నిర్మల్ ఎస్ఈ చౌహాన్, భైంసా డీఈ శ్రీనివాస్‌రెడ్డి, ఏఈ శివకుమార్ తదితరులు ఉన్నారు.

విజయవంతం చేయండి

భైంసాటౌన్: పట్టణంలోని ఎస్ఆర్ గార్డెన్‌లో శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి విలాస్ గాదేవార్ కోరారు. గురువారం ఆయన పట్టణంలో మాట్లాడారు. ముధోల్ నియోజకవర్గ బీఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యులు లోలం శ్యాంసుందర్, డా కిరణ్ కొమ్రేవార్, రమాదేవి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ భైంసా పట్టణ, మండల కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

గోడం నగేశ్‌ను గెలిపించాలి

● గ్రామాల్లో బీజేపీ నాయకుల ప్రచారం


కరపత్రాలు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు


ప్రచారం చేస్తున్న బ్రహ్మానందం, నాయకులు

బోథ్: ఆదిలాబాద్ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి గోడం నగేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగె బ్రహ్మానందం, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాకటి దశరథ్‌లు కోరారు. గురువారం మండలంలోని కౌఠ (బి), కనుగుట్ట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కేంద్ర పథకాలను ఇంటింటికీ తిరుగుతూ వివరించారు. మండల కేంద్రంలోని సాయి నగర్‌లో బీజేపీ నాయకులు ప్రచారం చేశారు. మండల కన్వీనర్ బోరె రవీందర్, రైల్వే బోర్డు సభ్యులు రమణ, పిడుగు అశోక్ రెడ్డి, జక్కుల వెంకటేశ్, బారె భోజన్న, నల్ల గంగయ్య పాల్గొన్నారు.

నేరడిగొండ: మరోసారి నరేంద్ర మోదీయే ప్రధాని కావాలని ప్రజలు కోరుకుంటున్నారని బీజేపీ మండల అధ్యక్షుడు సాబ్లే సంతోష్ సింగ్ అన్నారు. గురువారం మండలంలోని కుమారి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ధర్మపురి రాఘవులు, ఆకుల రాజశేఖర్, గడ్డం భీంరెడ్డి, జాదవ్ పరశురాం, గట్టు నారాయణ, ఏనుగు రవీందర్ రెడ్డి, తుమ్మజి భూమేశ్ చారి, శ్రీరామోజీ నవీన్ చారి, వినోద్ పాల్గొన్నారు.

తాంసి: ఆదిలాబాద్ ఎంపీగా బీజేపీ అభ్యర్థి గోడం నగేశ్‌ను గెలిపించాలని తాంసి జెడ్పీటీసీ రాజు కోరారు. గురువారం మండలంలోని వడ్డాడి, హస్నాపూర్, జామిడి గ్రామాల్లో గోడం నగేశ్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి, సంతోష్ రెడ్డి, సదానంద్, సుభాష్, పోచన్న, మహేందర్, అజయ్ పాల్గొన్నారు.

బీజేపీ స్ట్రీట్ కార్నర్ మీటింగ్

తలమడుగు: మండలంలోని ఝరి, షేకుగూడలో గురువారం బీజేపి ఆధ్వర్యంలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు పతంగి బ్రహ్మానంద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గోడం నగేశ్‌ను ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బోనగిరి స్వామి, మాజీ జెడ్పీటీసీ జక్కుల ప్రభాకర్, చంద్రకాంత్, దాతజీ కిరణ్, గోడం భుజంగ్ రావు, ముత్యాల దేవన్న, మహేందర్ యాదవ్, ఆడెపు శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, పాట్టిపెల్లి శ్రీను పాల్గొన్నారు.

బీజేపీతోనే అన్నివర్గాలకు న్యాయం

● ఎమ్మెల్యే పాయల్ శంకర్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

బేల: బీజేపీతోనే అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై నిర్వహించిన రోడ్‌షోలో ఎంపీ అభ్యర్థి గోడం నగేశ్‌తో కలిసి ప్రచారం చేశారు. కేంద్ర నిధులతోనే గ్రామాల్లో సీసీరోడ్లు, పల్లె ప్రకృతి వనాలు, శ్మశానవాటికలు నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దత్తా నిక్కమ్, తాక్రే మురళీధర్, రామెల్లి మోరేశ్వర్, బోనిగిరివార్ గణేష్, తాక్రే సందీప్, బొడకుంటి రాకేశ్, కోడే ప్రదీప్, ధర్నే జీవన్ పాల్గొన్నారు.

మళ్లీ నరేంద్ర మోదీ ప్రధాని కావాలి

ఆదిలాబాద్‌రూరల్: దేశం సుభిక్షంగా, సురక్షితంగా ఉండాలంటే మరోసారి నరేంద్రమోదీ ప్రధాని కావాల్సిన అవసరం ఉందని బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేశ్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. గురువారం మండలంలోని అంకోలి, తంతోలి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఆదరించి గెలిపిస్తే ప్రజల అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతానన్నారు. పలువురు బీజేపీలో చేరగా.. కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు సంతోష్, దయాకర్, వెంకన్న, స్వామి, చిల్కూరి జ్యోతిరెడ్డి, విజయ్ పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి

జైనథ్: దేశ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని ఎంపీ అభ్యర్థి గోడం నగేశ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్‌తో కలిసి రోడ్ షో నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని అతి ప్రాచీన శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గోడం నగేశ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ హయాంలో దేశంలో కుంభకోణాలు, ఉగ్రదాడులు జరిగియన్నారు. కార్యక్రమంలో కట్కం రాందాస్, బోయర్ విజయ్, రాకేశ్‌రెడ్డి, రమేశ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కు వినియోగించుకోవాలి


మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

తాంసి: ప్రతిఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకోవాలని స్వీప్ సీఈవో వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం భీంపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. అనంతరం గుంజాల గ్రామంలో ఓటుహక్కుపై అవగాహన కల్పించారు. ఈనెల 5న మండల కేంద్రంలో స్వీప్ ద్వారా నిర్వహించే ఓటరు అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆర్ఐ అశోక్, ఐకేపీ ఏపీఎం ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు అజయ్, సాయి నంద, సాయికుమార్ పాల్గొన్నారు.

తలమడుగు: అర్హులైన ప్రతిఒక్కరూ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించుకోవాలని మండలంలోని సుంకిడి, తలమడుగు, బరంపూర్, కుచలాపూర్, కజ్జర్ల, దేవాపూర్ గ్రామాల్లో గురువారం ప్రచారం నిర్వహించారు. ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం మహారాష్ట్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో ఉండడంతో తెలుగు, హిందీ, మారాఠీ భాషలో ప్రచారం చేశారు. స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని తహసీల్దార్ రాజమోహన్ కోరారు. మండలంలో 27,650 మంది ఓటర్లకు 43 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీవో వినోద్ కుమార్, పంచాయతీ కార్యదర్శి, రెవెన్యూ సిబ్బంది, ఓటర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

'ఆదివాసీ ఆడబిడ్డ గెలుపు ఖాయం'


ప్రచారం చేస్తున్న ఆడే గజేందర్, కాంగ్రెస్ నాయకులు

నేరడిగొండ: ఆదిలాబాద్ గడ్డపై కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆదివాసీ ఆడబిడ్డ ఆత్రం సుగుణ గెలుపు ఖాయమని బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు. గురువారం మండలంలోని వాంకిడి, నారాయణపూర్, గౌలిగూడ, బంధం గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం చేపట్టారు. గడప గడపకూ కాంగ్రెస్ గ్యారంటీల కరపత్రాలు పంచారు. కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి గెలుపుకు కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆడే వసంత్ రావు, అల్లూరి ప్రఫుల్‌చందర్ రెడ్డి, మురళీగౌడ్, ఆడే జనార్దన్, నాయిడి రవి, పాల శంకర్, బద్దం పోతారెడ్డి, మధుకర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అన్నివర్గాలకు న్యాయం

తాంసి: రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలోనే అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు. గురువారం బోథ్ ఇన్‌చార్జి సమక్షంలో భీంపూర్ మండలంలోని బీజేపీ, బీఆర్ఎస్‌కు చెందిన నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, జెడ్పీటీసీ గణేష్ రెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

బీజేపీ పాలనతో ప్రజలు విసిగిపోయారు

కైలాస్‌నగర్: బీజేపీ ప్రజావ్యతిరేక పాలనపై ప్రజలు విసిగిపోయారని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి విమర్శించారు. గురువారం జిల్లా కేంద్రంలోని 12 వార్డు పరిధిలోని 3వ జోన్‌లో ఎన్ని కల ప్రచారం చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోతో కూడిన కరపత్రాలు, స్టిక్కర్లను కాలనీవాసులకు అందజేశారు. బీజేపీ కేవలం మత రాజకీయాలను ప్రోత్సహిస్తూ అభివృద్ధిని గాలికి వదిలేసిందన్నారు. కేంద్రంలో ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతుందన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, వేముల నాగరాజు, రంజిత్ రెడ్డి, రెండ్ల రాజన్న, శ్రీని వాస్, అడేళ్లు, ఫిరోజ్ ఖాన్, కిరణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గుడిహత్నూర్: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఏలేటి అశ్విన్ రెడ్డి అన్నారు. ఆయన చేపట్టిన ప్రజాయాత్ర గురువారం మండలంలోని వైజాపూర్‌లో ప్రారంభమైంది. గ్రామస్తులు వీరికి ఘన స్వాగతం పలికారు. కమలాపూర్, సీతాగొంది, దాజితండా, మచ్చాపూర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించా రు. కాంగ్రెస్ అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో కోవ దౌలత్‌రావు మోకాశీ, గ్రామ పటేల్ మడావి లక్ష్మణ్, మహాజన్ ఆనంద్ రావు, సిడం లక్ష్మణ్, కరుణాకర్, ఆడే శీల, అంకత్ రవి, ఆసిఫ్ ఖాన్, మహేందర్ పాల్గొన్నారు.

'ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించండి'


మాట్లాడుతున్న శ్రీనివాస్

ఎదులాపురం: పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలని, మతోన్మాద, ఫాసిస్టు బీజేపీని ఓడించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని కుమ్రం భీమ్ భవనంలో జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బీజేపీ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తున్న ప్రజా ఉద్యమాల పైన, కార్యకర్తలపైన క్రిమినల్ చట్టాలను ఉపయోగిస్తుందన్నారు. ప్రతిపక్ష నాయకులపై సీబీఐ, ఈడీ, ఐటీ దాడులను చేయిస్తుందని మండిపడ్డారు. ఎలక్ట్రోరల్ బాండ్స్ ద్వారా విరాళాలనిటిని తమ వశం చేసుకుని గుత్తాధిపత్యాన్ని సాధించి విరాళాలను ప్రతిపక్షాలకు చేరనీయకుండా అడ్డుకునే పరిస్థితిని కల్పిస్తోందన్నారు. ఆదివాసీలను అడవికి దూరం చేయాలని చూస్తోందన్నారు. సమావేశంలో పీవోడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి అందె మంగ, ఉపాధ్యక్షురాలు జ్యోతి, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ నారాయణ, రాజు, దుర్గం కళావతి, అరికెల్ల కేశవ్, గౌరాల సుభాశ్, ఎర్రజి హరీశ్, మడావి గణేశ్ పాల్గొన్నారు.

జొన్న కొనుగోళ్లు పకడ్బందీగా చేపట్టాలి


కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎం శ్రీనివాస్

ఇచ్చోడ: జొన్న కొనుగోళ్లను పక్బందీగా చేపట్టాలని ఆదిలాబాద్ మార్కెట్ డీఎం శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో జొన్నల కొనుగోళ్లను పరిశీలించారు. నిబంధనల ప్రకారం కొనుగోళ్లు జరపాలన్నారు. జొన్నలు విక్రయించే రైతుల వద్ద పంటల ఆన్‌లైన్ పత్రాలను పరిశీలించాలన్నారు. ఆయన వెంట సహకార సంఘం సీఈవో ఈశ్వర్, మార్కెటింగ్ శాఖ సిబ్బంది ఉన్నారు.

నాణ్యమైన పంటను తీసుకురావాలి

బోథ్: రైతులు మార్కెట్‌కు నాణ్యమైన పంటను తీసుకురావాలని మార్క్‌ఫెడ్ డీఎం శ్రీనివాస్ రైతులకు సూచించారు. గురువారం బోథ్ మార్కెట్ కమిటీ ఆవరణలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జొన్న కొనుగోలు చేసేటప్పుడు పంటను శుభ్రం చేయాలన్నారు. దుమ్ముతో కూడిన పంట ఉంటే విపణిలో ధర రావడం లేదన్నారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి మనోహర్, సిబ్బంది స్వామి ఉన్నారు.

సమావేశం జయప్రదం చేయండి


మాట్లాడుతున్న దర్శనాల మల్లేశ్

ఎదులాపురం: జిల్లా కేంద్రంలోని యాదవ సంఘ భవనంలో ఈనెల 3న నిర్వహించే సీపీఎం పార్లమెంట్ స్థాయి కార్యకర్తల సమావేశాన్ని జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేశ్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. రాష్ట్ర నాయకులు జి.వెంకటేశ్, ఉమ్మడి జిల్లా నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. సమావేశంలో నాయకులు తొడసం భీంరావు, బండి దత్తాత్రి, పూసం సచిన్, ఆర్.మంజుల, లింగాల చిన్నన్న పాల్గొన్నారు.

ఆదరించండి.. అభివృద్ధి చేస్తా

● బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు


ప్రచారం చేస్తున్న ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు

తాంసి: రానున్న ఎంపీ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా ఆదరించి, గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు అన్నారు. బుధవారం రాత్రి మండలంలోని గిరిగాం, అంబుగాం, లీంగూడ, అట్నంగూడ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటా తిరుగుతూ.. ఓటు అభ్యర్థించారు. బీఆర్ఎస్ హయాంలో ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. పార్లమెంట్‌లో తెలంగాణ గళం వినిపించడం కోసం ఎంపీగా గెలిపించాలని కోరారు. ఇందులో మండల ప్రధాన కార్యదర్శి రమణ, నాయకులు కృష్ణ, అశోక్, ఉత్తం, మహేందర్ పాల్గొన్నారు.

కష్టపడి పని చేద్దాం..

ఉట్నూర్‌రూరల్: కష్టపడి పనిచేసి బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కును ఎంపీగా గెలిపిద్దామని ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భుక్య జాన్సన్ నాయక్ అన్నారు. గురువారం తిరుమల ఫంక్షన్ హాల్‌లో ఉట్నూర్, ఇంద్రవెల్లి, సిరికొండ మండలాల కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. జెడీచైర్మన్ జనార్దన్ రాథోడ్, మాజీ మంత్రి జోగు రామన్న, ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ మోసపూరిత హామీలతో గద్దెనెక్కిందని ఈ ఎన్నికల్లో మోసపూరిత పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో యునూస్ అగ్బాని, జెడ్పీటీసీ చారులత, ఎంపీపీ జైవంత్‌రావు, శ్రీరాంనాయక్, అంజత్, తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌వి మోసపూరిత హామీలు'


మాట్లాడుతున్న జోగు రామన్న

ఆదిలాబాద్‌టౌన్: బీజేపీ, కాంగ్రెస్ మోసపూరిత హామీలతో మళ్లీ జనాల్లోకి వస్తున్నారని మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. గురువారం ఆదిలాబాద్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జైనథ్ మండల నాయకులతో సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కుతో కలిసి మాట్లాడారు. ప్రతీ కార్యకర్త ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిందన్నారు. సమావేశంలో ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, నాయకులు లింగారెడ్డి, రోకండ్ల రమేశ్, ఇజ్జగిరి నారాయణ, రమేశ్‌రెడ్డి, జోగు మహేందర్, విజయ్, దేవన్న, ఊశన్న, నర్సమ్మ, పరమేశ్వర్ పాల్గొన్నారు.

'సంక్షేమంలో కాంగ్రెస్, బీజేపీ విఫలం'


ప్రచారం చేస్తున్న జోగు ప్రేమేందర్

కైలాస్‌నగర్: ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించడంలో బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ ఆరోపించారు. గురువారం పట్టణంలోని గాంధీనగర్‌లో మార్నింగ్ వాక్ పేరిట ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కును కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అజయ్, అశ్రాఫ్, సాజిదుద్దీన్, కోవ రవి, సంజయ్, భరత్, రామ్ కుమార్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌టౌన్: కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో విఫలమైందని ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని వార్డు నం.19 గాంధీనగర్‌లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మళ్లీ ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు అజయ్, రాము, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం


ప్రచారం చేస్తున్న నాయకులు

నేరడిగొండ: గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు విస్తృత ప్రచారం చేపడుతున్నారు. గురువారం మండలంలోని పిచరా, నాగామాల్యాల్, మాట్లొద్ది, సావర్గం, గోవింద్‌పూర్ గ్రామాల్లో పర్యటించారు. గడప గడపకూ వెళ్లి బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. నేరడిగొండ ఎంపీపీ రాథోడ్ సజన్, వైస్ ఎంపీపీ మహేందర్ రెడ్డి, శివారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వీడీసీ చైర్మన్ రవీందర్ రెడ్డి, రవి, నారాయణ, సురేందర్, మహేందర్, కరణ్, గులాబ్, మదన్‌సింగ్, సోలంకి శీను, చింటూ పాల్గొన్నారు.

ఇచ్చోడ: తెలంగాణ గళం పార్లమెంట్‌లో వినిపించలంటే బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. గురువారం మండలంలోని ముఖార(బి), దర్మంపూరి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికలకు ముందు అమలు కానీ హామీలు ఇచ్చి ఎన్నికల తర్వాత ముఖం చాటేసిన కాంగ్రెస్‌ను నమ్మవద్దన్నారు. కార్యక్రమంలో ముఖరా(బి) ఎంపీటీసీ గాడ్గే సూభాష్, మాజీ సర్పంచులు పాండురంగ్, అడప్ మారుతి, మహిమూద్, మహేందర్ రెడ్డి, సాబీర్, మతిన్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

తాంసి: బీఆర్ఎస్ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని మండల కార్యదర్శి రమణ అన్నారు. గురువారం మండలంలోని పొన్నారిలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు వినోద్ రెడ్డి, కృష్ణ, గోవర్ధన్ రెడ్డి, రఘు, మహేందర్, అశోక్, నాగారెడ్డి, లక్ష్మిపతి పాల్గొన్నారు.

బాల్య వివాహాలు అరికట్టేందుకు కృషి చేయాలి


మాట్లాడుతున్న తహసీల్దార్ తుకారాం

ఇచ్చోడ: బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని తహసీల్దార్ తుకారాం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బాల్య వివాహాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. బాల్య వివాహాలు అనేక అనర్థాలకు దారి తీస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు బాల్య వివాహాం చేయవద్దన్నారు. సమావేశంలో వైద్యాధికారి సాగర్, ఎంఈవో ఉదయ్‌రావు, ఎంపీడీ కార్యాలయం సూపరింటెంట్ పుష్ప, ఈజీఎస్ ఏపీవో నరేందర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఉమారాణి, చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ సతీష్, రవికాంత్, అంగన్‌వాడీ కార్యకర్తలు, కిశోరబాలికలు, తదితరులు పాల్గొన్నారు.